http://www.agnidharanews.com

# అగ్నిధార

సోమవారం 30 జూన్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828





# తెలంగాణ బీజేపీలో ఉత్కంఠ

- కొత్త నాయకుడెవరు?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపికకి నోటిఫికేషన్ విడుదల
- జూలై ఒకటో తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన
- బీజేపీ పార్టీకి విధేయుడిగా ధర్మపురి అరవింద్‌కు గుర్తింపు ఉంది
- ఇక బీజేపీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాకు సన్నిహితుడిగాను ఆయన ముద్ర వేసుకున్నారు
- తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత
- ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ మధ్యే పోటీ
- అధ్యక్ష పదవిపై బయటికి చెప్పకపోయినప్పటికీ.. పార్టీలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందనే ప్రచారం

హైదరాబాద్

తెలంగాణ బీజేపీలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే దానిపై పార్టీలో చర్చ నడుస్తోంది. బీజేపీ ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ మధ్యే పోటీ ఉందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇక, జూలై ఒకటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన వెలువడనుంది. కాగా, నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపికకి నోటిఫికేషన్ విడుదల కానుంది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. రేపు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. జూలై ఒకటో తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన చేస్తారు. అయితే, తెలంగాణ బీజేపీ ప్రముఖంగా ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ మధ్యే పోటీ ఉన్నట్టు తెలుస్తోంది. వీరిద్దరిలో ఒకరిని సారథ్య బాధ్యతలు వరించే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా.. - మిగతా3లో



## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసు
- ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుంది

# తెలంగాణలోనూ బీజేపీదే అధికారం!

- అప్పటిలోగా దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం
- నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా
- పసుపు రైతుల 40 ఏళ్ల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని వ్యాఖ్య
- రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది
- పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి
- ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసింది



నిజామాబాద్:

నలభై ఏళ్ల పసుపు రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పసుపు పంటకు నిజామాబాద్ రాజధానిలాంటిదని చెప్పారు. "నా చేతుల మీదుగా పసుపుబోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణకు పసుపు బోర్డు కోసం భాజపా ఎంపీలు ఎంతో పోరాడారు. దీంతో తెలంగాణకు పసుపుబోర్డు ఇవ్వడమే కాదు.. దానికి - మిగతా3లో



## ఫలించిన 60 ఏళ్ల పోరాటం

- ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా
- 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి
- సాయి సారథినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు
- ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు



## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త

- కేంద్రం హెచ్చరిక
- ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు
- తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు మెసేజ్‌లు



## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్

- ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం
- దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు
- ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు

# బాధ్యత మాది కాదు



"భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది

ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ..

ఇప్పుడు వాటిని అమలు చేయాలని భాజపాను అడుగుతోంది

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన చేసిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు తెలంగాణ ప్రజలు, రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ కో-ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హోంశాఖ మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. నేషనల్ కో-ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్‌కి సంబంధించిన బ్రాంచ్ ఆఫీస్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయబోతున్నట్లు అమిత్‌షా వెల్లడించారని చెప్పారు. "భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు వాటిని అమలు - మిగతా3లో



## మార్స్‌పై నీటి జాడలు!

- కీలక సమాచారం వెల్లడించిన నాసా క్యూరియాసిటీ రోవర్!
- మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే.
- నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు
- బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా

# కాంగ్రెస్‌లో 'కొండా' కల్లోలం


- ఆ పార్టీ ఎమ్మెల్యేల అత్యవసర భేటీ
- హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు భేటీ
- మురళి శనివారం భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చి, నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమైన సంగతి తెలిసిందే



# మార్స్‌పై నీటి జాడలు!

ఈ అనంత విశ్వంలో ఎన్నో రహస్యాలున్నాయి. భూమిని పోలిన గ్రహాలతో పాటు శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఎన్నో మిస్టరీలను ఛేదించారు. మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే. మార్స్‌పై జీవం ఉన్నదా? అనే కోణంలో పరిశోధనలు సాగుతుండగా.. ఈ దిశగా కీలక పురోగతి చోటు చేసుకున్నది. నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు చేపట్టింది. ఈ ప్రాంతంలో అక్కడ భూగర్భంలో నీరు చాలాకాలం పాటు క్రియాశీలంగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి. ఇది మార్స్ వాతావరణ చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్నది.

నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ ప్రస్తుతం మౌంట్ షార్ప్ భాగంలోని బాక్స్‌వర్క్ ప్రాంతాన్ని పరిశీలిస్తోంది. ఇది మార్స్ ఉపరితలంపై 12 మైళ్ల పొడవున విస్తరించి ఉంది. ఇప్పటి వరకు ఇది కేవలం ఉపగ్రహాల ద్వారా మాత్రమే గమనించిన ఈ ప్రాంతానికి తొలిసారిగా రోవర్ చేరుకుంది. ఇక్కడి రాళ్లలో రాళ్లలో మెగ్నీషియం సల్ఫేట్, కాల్షియం సల్ఫేట్ వంటి ఉప్పు ఖనిజాలు అధికంగా ఉన్నట్లు గుర్తించింది. ఇవి సాధారణంగా నీరు ఆవిరైపోయిన తర్వాతే ఏర్పడుతాయి. దాంతో అక్కడ గతంలో నీరు ఉందని.. ఆ తర్వాత వాతావరణంలోని మార్పులతో ఎండిపోయి ఎడారిని తలపిస్తున్నట్లుగా సూచిస్తున్నది. కేవలం మట్టి, ఖనిజాలే కాకుండా రాళ్లలో మినరల్ వీన్స్‌ని సైతం గుర్తించారు. నీరు చాలా కాలం పాటు భూగర్భంగా ప్రవహించి ఉండే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఇది నిజమైతే, మార్స్‌పై జీవనానికి అనువైన వాతావరణం భావించిన దానికంటే ఎక్కువ కాలం పాటు కొనసాగినట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రోవర్



రాళ్లను తవ్వి నమూనాలను సేకరిస్తోంది.

వాటిని విశ్లేషించగా మార్స్ జలరాశులకు సంబంధించిన చరిత్ర, గ్రహ నిర్మాణ పరిణామాలపై కీలక సమాచారం లభించే అవకాశం ఉంది. మార్స్‌తో పాటు ఇతర గ్రహాలు, పలు గ్రహాల ఉపగ్రహాల్లోనూ నీటి ఉనికిని గుర్తించారు. భూమి ఉపగ్రహమైన చంద్రుడి ఉపరితలంపై 2009లో భారత్ చేపట్టిన చంద్రయాన్-1 మిషన్ ద్వారా దక్షిణ ధ్రువ ప్రాంతంలో నీటి జాడలను గుర్తించారు. అలాగే, జూపిటర్ ఉపగ్రహమైన యూరోపాలోనూ మంచుతో కప్పిన ఉపరితంలోని లోతుల్లో భారీ జలరాశులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. శని ఉపగ్రమైన ఎన్సెలడస్ ఉపరితలంలో నీరు మంచురూపంలో ఉందని అంచనా. టైటాన్‌లో మీథేన్, ఇథేన్ నిండిన ఉపగ్రహం.. ఉపరితంలో నీటి సముద్రం ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

# తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..ఎందుకంటే..

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీనెలా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు (జూన్ 29) పలు అంశాలను ప్రస్తావించారు. భారతదేశాన్ని ట్రకోమా(కంటి వ్యాధి) నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా తెలంగాణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మూడువేల మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషమన్నారు. యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారన్నారు. ఢిల్లీ ప్రజలు నది ఒడ్డున యోగా చేశారని, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వద్ద కూడా యోగా కార్యక్రమాలు జరిగాయన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ తదితర ప్రాంతాల్లో యోగా వేడుకలు



జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కైలాశ్-మానసరోవర్ యాత్ర చాలా కాలం తర్వాత తిరిగి ప్రారంభమైందని, జూలై మూడు నుండి అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానున్నదన్నారు. మరోవైపు మన దేశం ఆరోగ్య రంగంలోనూ విజయం సాధించిందని, భారత్ ట్రాకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. భారతదేశంలోని 64 శాతం జనాభాకు సామాజిక భద్రత అందుబాటులో ఉందంటూ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఒక నివేదికను విడుదల చేసిందన్నారు. దేశంలో దాదాపు 95 కోట్ల మంది సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాటి అత్యవసర పరిస్థితి చీకటి రోజులను కూడా గుర్తుచేసుకున్నారు. ఆనాటి సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను రద్దు చేశారన్నారు. అయితే చివరకు వివిధ పోరాటాలతో ప్రజలు గెలిచారని, ఫలితంగా అత్యవసర పరిస్థితిని ఎత్తివేశారన్నారు. ఆ సమయంలో ధైర్యంగా ముందుకొచ్చి పోరాడిన వారిని మనం గుర్తుంచుకోవాలన్నారు. కాగా మేఘాలయకు చెందిన ఎరి సిల్క్ ఇటీవలే జీఐ ట్యాగ్‌ను పొందిందని, ఎరి సిల్క్‌ను 'అహింసా సిల్క్' అని కూడా పిలుస్తారన్నారు. చివరిగా ప్రధాని మోదీ భారత అంతరిక్ష మిషన్ గురించి కూడా మాట్లాడారు. వ్యోమగామి శుభాన్షు శుక్లాను అభినందించారు.

# ఇజ్రాయెల్‌పై అనుమానం.. బదులిచ్చేందుకు సిద్ధం

**టెహ్రాన్:** కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయెల్‌నిబద్ధతపై పలు అనుమానాలు ఉన్నట్లు ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌసావి తెలిపారు. ఒకవేళ శత్రుదేశం ఒప్పందాన్ని ఉల్లంఘించి మరోసారి దాడులు చేసినా.. బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ షరతులకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉంటుందా? లేదా? అన్నదానిపై మాకు చాలా సందేహాలున్నాయి. అందుకే మేం అప్రమత్తంగా ఉన్నాం. ఒకవేళ శత్రుదేశం మరోసారి దాడులు చేస్తే.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కచ్చితంగా బదులిస్తాం" అని మౌసావి అన్నారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదని, కేవలం ఇజ్రాయెల్ దాడులకు పూర్తి




స్థాయిలో ప్రతిస్పందించిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన 6 రోజుల తర్వాత ఇరాన్ టాప్ మిలిటరీ కమాండర్ ఈ విధంగా స్పందించడం గమనార్హం. ఇరాన్‌లోని అణుస్థావరాలే లక్ష్యంగా జూన్ 13 నుంచి ఇజ్రాయెల్ గగనతల దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అక్కడికి 12 రోజుల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, రెండు దేశాలూ గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. శత్రుదేశం కదలికలపై దృష్టి పెట్టాయి. ప్రతిదాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..

# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయించింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ



తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్ బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. దీంతో, ఓటర్లకు తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. ఇది వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది' అని తెలిపారు.

## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం



**బెంగళూరు:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో మార్పులు జరుగనున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే తెలిపారు. రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం అవుతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం రామనగరంలో మీడియతో మాట్లాడారు. ఈ ఏడాది చివర్లో కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వం మార్పు గురించి వస్తున్న ఊహాగానాలపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు, మూడు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసని, ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కాగా, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా అయిన డీకే శివకుమార్ శ్రమ, కార్యాచరణ, వ్యూహాలు కారణమన్నది అందరికీ తెలుసని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ గుర్తు చేశారు. శివకుమార్ సీఎం అవుతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'అవును, నేను చెబుతున్నా. విప్లవాత్మక రాజకీయ పరిణామాల కోసం కొంతమంది నాయకులు సూచిస్తున్న తేదీ సెప్టెంబర్ తర్వాత జరుగుతుంది. వారు మాట్లాడుతున్నది ఇదే. రెండు మూడు నెలల్లో నిర్ణయం తీసుకుంటారు. డొంక తిరుగుడు కాకుండా నేను నేరుగా చెబుతున్నా' అని అన్నారు.

## హలో.. లంచం త్వరగా ఇచ్చేయాలి



**దొడ్డబళ్లాపురం(కర్ణాటక):** స్టాఫ్ నర్స్ కాంట్రాక్ట్ రెన్యూవల్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన డాక్టర్ ఆడియో ఒకటి వైరల్‌గా మారిన ఘటన చిత్రదుర్గ జిల్లా హిరియూరు తాలూకా జవగొండనహళ్లిలో వెలుగు చూసింది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండేళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ రెన్యూవల్ కోసం అక్కడి వైద్యుడు డాక్టర్ క్రిష్ణను కోరగా రూ.5వేలు లంచం అడిగాడు. డబ్బు ఇవ్వకపోతే రేటు రూ.10వేలు అవుతుందని, ఇంకా లేట్ చేస్తే రూ.15వేలు అవుతుందని, ఎవరికి చెపుకున్నా తాను సంతకం పెట్టబోనని నర్స్‌ను హెచ్చరించాడు. ఈమేరకు ఆడియో లీక్ అయ్యి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది.

## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త

**ఇంటర్నెట్ డెస్క్:** అమాయకులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు రచిస్తున్నారు. తాజాగా



దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు పేర్కొంటూ వాట్సప్‌లో వారు మెసేజ్‌లు పంపడంపై కేంద్రం అప్రమత్తమైంది. ప్రభుత్వం ఎలాంటి ఉచిత ల్యాప్‌టాప్‌లూ ఇవ్వడంలేదని స్పష్టం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. "కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను అందించడం ద్వారా విద్యలో డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తోంది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వ ఉచిత ల్యాప్‌టాప్ పథకం కింద ఉచిత ల్యాప్‌టాప్ పొందాలనుకుంటే.. అధికారిక సైట్‌ను సందర్శించి మీ అర్హతను చెక్ చేసుకోచ్చు" అని పేర్కొంటూ సైబర్ కేటుగాళ్లు పంపిన మెసేజ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. ఈ సందేశం నకిలీది, పూర్తిగా మోసపూరితమైనదని ప్రకటించింది. ఇలాంటి అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది. ఎప్పుడైనా అధికారిక వర్గాల ద్వారా సమాచారాన్ని వెరిఫై చేసుకోవాలని కేంద్రం సూచించింది.

## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్

**ఇంటర్నెట్ డెస్క్:** మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం. దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు రావడంతోపాటు సామాజిక



మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరిగింది. ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తాజాగా ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. "ఐష్‌బాగ్‌లో ఆర్‌వోబీ నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యంపై దర్యాప్తునకు ఆదేశించా. నివేదిక ఆధారంగా ఎనిమిది మంది పీడబ్ల్యూడీ ఇంజినీర్లపై చర్యలు తీసుకున్నా. ఇందులో ఏడుగురు ఇంజినీర్లపై తక్షణమే సస్పెన్షన్ విధించా. నిర్మాణ ఏజెన్సీ, డిజైన్ రూపొందించిన కన్సల్టెంట్‌లను బ్లాక్‌లిస్టులో చేర్చాం. ఆర్వోబీ పునరుద్ధరణ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. రాజధాని భోపాల్‌లో ఐష్‌బాగ్ వద్ద రూ.18 కోట్లతో ఇటీవల కొత్తగా ఓ రైల్వే వంతెన నిర్మించారు. అయితే, అది 90 డిగ్రీల మలుపు కలిగి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీసింది. నిర్మాణ సంస్థ మాత్రం ఆ డిజైన్‌ను సమర్థించుకుంది. సమీపంలో మెట్రో రైల్ స్టేషన్, భూమి కొరత దృష్ట్యా ఇలా నిర్మించడం తప్పితే మరో మార్గం లేదని వివరణ ఇచ్చింది. కొంచెం అదనపు భూమి అందుబాటులో ఉంటే ఆ మార్గం సవ్యంగానే ఉండేదని చెప్పింది. అయినప్పటికీ తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# తెలంగాణలోనూ బీజేపీదే అధికారం!

-మొదటిపేజీ తరువాయి

ఛైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించాం. నిజామాబాద్ పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. పసుపు ఒక దివ్య ఔషధం. యాంటీ వైరల్, యాటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్‌గా పనిచేస్తుంది. 2030 నాటికి ఒక బిలియన్ డాలర్ విలువైన పసుపును మనం ఎగుమతి చేయాలి. ఈ బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ కల్పిస్తాం. ఇక్కడి పసుపు పంటకి జియో ట్యాగింగ్ చేస్తున్నాం. భారత్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు మేలు చేయాలని కృషి చేస్తున్నాం"అని కేంద్రమంత్రి అమిత్‌షా తెలిపారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారని కేంద్రమంత్రి అమిత్ షా గుర్తు చేశారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందన్నారు. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయని ఆయన చెప్పారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయని వివరించారు. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుందని అమిత్ షా వెల్లడించారు.



### తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం

తెలంగాణలో బీజేపీ తప్పక అధికారంలోకి వస్తుందని అమిత్ షా దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయమైందని తెలుస్తోందని వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారని చెప్పారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని అమిత్? షా వెల్లడించారు. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారని ఆయన అన్నారు.

### దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

మావోయిస్టులు (నక్సలైట్లు) తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 'పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసిందని ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో ఆదేశానికి, ప్రపంచానికి తెలిసింది అని అమిత్?షా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని మాత్రమే కాకుండా దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు. నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండని అక్కడ ఉన్న సభికుల్ని ఉద్దేశించి అమిత్?షా అన్నారు. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కోరారు. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్?షా పిలుపునిచ్చారు. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారంతా జన జీవన స్రవంతిలోకి వచ్చేసినట్లు గుర్తుచేశారు.

### బీఆర్ఎస్‌పై మండిపడిన అమిత్ షా

బీఆర్ఎస్ సర్కార్ అవినీతికి పాల్పడిందా లేదా అని ప్రజలను అమిత్ షా ప్రశ్నించారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీఆర్ఎస్? పోయింది కానీ, అవినీతి పోలేదు అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కార్యాక్రమానికి హాజరయ్యారు.

### రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం:

### కేంద్రమంత్రి బండి సంజయ్

నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రసంగించారు. "పసుపు బోర్డు కోసం ఇందూరు రైతులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఢిల్లీలో పసుపు అర్వింద్ అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా ఆదేశాలతో నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేశారు. దీంతో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్ వ్యక్తినే నియమించారు. రైతును రాజు చేయాలనేది గత నినాదం. రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం. రైతులంతా మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి.. అండగా ఉండాలి. తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. భాజపాకు ఒక్కసారి అవకాశమివ్వండి" అని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు

-మొదటిపేజీ తరువాయి

చేయాలని భాజపాను అడుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధత్య మాది కాదు. కేవలం భాజపా ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాత్రమే మాది. కాంగ్రెస్ హామీలను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు?కిషన్‌రెడ్డి ఏం తెచ్చారనే విచిత్ర వాదన వినిపిస్తోంది. అధికారంలో కాంగ్రెస్ నేతలు ఉండి హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వేయడం ఏంటి? ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నా"అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం



**హైదరాబాద్:** మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలను ఆదివారం హైడ్రా సిబ్బంది తొలగించారు. 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి వచ్చింది. సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారధినగర్ పేరిట 35 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. 1,533 గజాల స్థలాన్ని పార్క్‌గా చూపించారు. లేఅవుట్ వేసిన నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించారు. అధికారులను మేనేజ్ చేసి ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నారు. ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంతో సాయిసారధి నగర్ వాసులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి.. ఇవాళ ఆక్రమణలు తొలగించారు. 60 ఏళ్ల పోరాటం ఫలించిందని స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ బీజేపీలో ఉత్కంఠ..

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు సాయంత్రం వరకు కొత్త అధ్యక్షుడి అభ్యర్థికి అధిష్టానం సంకేతాలు ఇవ్వనున్నట్టు సమాచారం. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్లతో ఓటరు జాబితా రెడీ అయ్యింది. ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. నామినేషన్ వేయాలా వద్దా అనేదానిపై తర్వాత నిర్ణయించుకుంటానని రాజాసింగ్ తెలిపారు.
అయితే, అధ్యక్ష పదవి కోసం పార్టీలోని ముఖ్య నేతలంతా ఎవరి స్థాయిలో వాళ్లు ప్రయత్నాలు చేశారు. కానీ సుదీర్ఘ కసరత్తు, అనేక సమీకరణాలు, వడపోతల తర్వాత.. చివరగా రేసులో ఇద్దరే ఇద్దరు నేతలు మిగిలారు. వాళ్లే ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్. అధ్యక్ష పదవిపై బయటికి చెప్పకపోయినప్పటికీ.. పార్టీలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే సామర్థ్యం ఉన్న నేతకే పార్టీ పగ్గాలు అప్పగిస్తామని ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు.

### ఈటల – అరవింద్..

బీజేపీ పార్టీకి విధేయుడిగా ధర్మపురి అరవింద్‌కు గుర్తింపు ఉంది. ఇక బీజేపీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాకు సన్నిహితుడిగాను ఆయన ముద్ర వేసుకున్నారు. తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. సూటిగా విమర్శలు చేయడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. మిగతా నేతల నుంచి పెద్దగా వ్యతిరేకత లేకపోవడం, బలమైన రాజకీయ నేపథ్యం ఆయనకు కలిసివచ్చే అంశాలుగా భావిస్తున్నారు. ఇక ఈటల రాజేందర్‌ను తీసుకుంటే.. తెలంగాణలో బలమైన బీసీ నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఉద్యమ నాయకుడిగా ప్రజాదరణ ఉంది. రాష్ట్ర రాజకీయాలపై పూర్తి పట్టు ఉండడంతో పాటు ప్రత్యర్థి పార్టీల బలాబలాలపై అవగాహన ఉంది. పార్టీలో చేరినప్పుడు అధిష్టానం ఇచ్చిన హామీ కూడా ఆయనకు అనుకూలమైన అంశమే అంటున్నాయి పార్టీ వర్గాలు. కొత్త నాయకుడు ఎవరు అనే చర్చ మొదలైంది.

## కాంగ్రెస్ నేత రావి శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు

**ఆసిఫాబాద్ :** కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడింది. శ్రీనివాస్‌ను ఆరేళ్లపాటు సస్పెండ్ చేస్తున్నట్టు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ప్రకటించింది. రావి శ్రీనివాస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కపై విమర్శలు చేశారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశారని ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన టీపీసీసీ క్రమశిక్షణ చర్య కమిటీ(డీఏసీ) ఛైర్మన్ చిన్నారెడ్డి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ నెల 28వ తేదీలోపు వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో పార్టీ నియమావళిని అనుసరించి చర్యలుంటాయని షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు. రావి శ్రీనివాస్ నుంచి సరైన వివరణ రాకపోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు.

# కాంగ్రెస్‌లో 'కొండా' కల్లోలం..

**వరంగల్ జిల్లా:** వరంగల్ రాజకీయాలు.. అధికార కాంగ్రెస్ పార్టీని షేక్ చేస్తున్నాయి. కొండా మురళీ లేఖ నేపథ్యంలో వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీలు, వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్‌తో సహా పలువురు భేటీ అయ్యారు. కాగా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి పార్టీ క్రమశిక్షణ కమిటీకి ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్న లేఖ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. మురళి శనివారం భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చి, నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమైన సంగతి తెలిసిందే. కమిటీ చైర్మన్ మల్లురవి, సభ్యులు శ్యాంమోహన్, జి.వి.రామకృష్ణ, కమలాకర్‌రావులతో గంటన్నరకు పైగా ఈ సమావేశం జరిగింది.
ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించి, తమపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఆ లేఖలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. సీఎం సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి గురించి పేర్కొన్న అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

### పొంగులేటి మాపై కక్షగట్టారు!

కొండా మురళి క్రమశిక్షణ కమిటీ భేటీకి వెళ్లడానికి ముందే ప్రచారంలోనికి వచ్చిన ఆ లేఖలో తొలుత మంత్రి పొంగులేటి గురించి ప్రస్తావించినట్లు సమాచారం. 2007లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన సమయంలో దళితులు, గిరిజనులకు ఎక్కువ సీట్లు వచ్చేలా తాను పనిచేశానని,



అందుకే జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు రిజర్వుడ్ కేటగిరీకి వెళ్లాయని తెలిపారు. ఈ పరిణామంతో సీటు కోల్పోయిన కాంగ్రెస్ సీనియర్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి.. అందుకు తానే కారణమని చెబుతూ రాజకీయాలకు దూరమయ్యారని చెప్పారు. ఇప్పుడు ఆయన అల్లుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వచ్చి, ఆ కోపంతో తన సతీమణి, మంత్రి కొండా సురేఖపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించినట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్‌రెడ్డి గతంలో కొండా సురేఖపై పోటీ చేస్తే 2 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని, డీలిమిటేషన్‌లో ఆయన సీటు ఎగిరిపోయేందుకు కూడా తానే కారణమని నరేందర్‌రెడ్డి కోపం పెంచుకున్నారని లేఖలో పేర్కొనట్లు సమాచారం. జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల గురించి కూడా కొండా మురళి తన లేఖలో వివరించినట్లు తెలిసింది. వర్ధన్నపేటలో తమ ప్రభావం బలంగా ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో సత్సంబంధాలున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నుంచి గత ఎన్నికల్లో తననే పోటీ చేయాలని ప్రజలు కోరినా టీడీపీ నుంచి వచ్చిన గండ్ర సత్యనారాయణకు మద్దతిచ్చామని, ఇప్పుడు ఆయన తమకు వ్యతిరేకంగా ఇతర నేతలతో కలిశారని ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం.

# దేశంలో ఫోన్ ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్ :** దేశంలో ఫోన్ ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ సీనియర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ కాంగ్రెస్ మంత్రులు, నాయకులు సిగ్గు లేకుండా ఫోన్ ట్యాపింగ్ అంశం గురించి అడ్డగోలుగా మాట్లాడడం వింతగా ఉందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి వంత పాడే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎవరు పిలవకపోయినా.. నా ఫోన్ ట్యాప్ అయ్యిందని కామెడీ చేస్తున్నాడు. ఈ ఫోన్ ట్యాపింగ్ విచారణ చేస్తారు పోలీస్ అధికారులా? గాంధీ భవన్‌లో ఉండే కాంగ్రెస్ మంత్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులా? ఏది వాస్తవమో.. ఏది అవాస్తవమో.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ప్రజలకు తెలియజేయండి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ.. హెూం మంత్రిగా బాధ్యతగల పదవిలో ఉంటూ సీఎం రేవంత్ ఇస్తున్న ఆదేశాలతో వారి అనుంగు మీడియాతో తప్పుడు రాతలపై, పిచ్చి కూతలు, దొంగ లీకులతో వ్యక్తిగతంగా దాడులు చేస్తున్నారు. మహా టీవీతో పాటు మరికొన్ని వార్తా సంస్థలు, యూట్యూబ్ ఛానెల్లు అడ్డగోలుగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వారందరిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రేవంత్ ఆదేశాలతో మా బీఆర్ఎస్వీ నాయకుడు గెల్లు శ్రీనివాస్‌పై అక్రమ కేసులు బనాయించిన పోలీసులు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అడ్డగోలుగా, అశ్లీలంగా, జుగుప్సాకరమైన వార్తలు రాసిన మహా టీవీపై తెలంగాణ పోలీసులు సుమోటోగా కేసు పెట్టాలి. నిన్న మా బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మహా టీవీపై ఫిర్యాదు చేయడానికి వెళ్ళితే.. తొలుత ఫిర్యాదు తీసుకోకపోతే, బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే అయిష్టంగా పోలీసులు ఫిర్యాదు తీసుకుంటున్నారు అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, ప్రజాసమస్యలను కాపాడాల్సిన పోలీసులు. నేడు 80-90 కేసుల నేర చరిత్రతో పాటు ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా కెమెరాల ముందు దొరికిన ఒక దొంగ మాటలు విని హేయమైన పాత్ర పోషిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా సొంత ప్రభుత్వ మంత్రులైన పొంగులేటి, కొండా సురేఖలతో పాటు ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తుండడం నిజం కాదా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.



## సంపాదకీయం

# ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది

కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈనెలలో ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి.మానవుని మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాల కు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరంఅసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది. అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశా ల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగు తున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకు న్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం. ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది. దాని చార్టర్‌ని చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియ న్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఇతర దేశాలకు సంతకం చేసి, వారు ఆమోదించిన తరువాత ఉనికిలోకి వచ్చింది.ప్రస్తుతం 75 సంవత్సరాలు గడచినా తొలుత రూపొందించిన చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటం, అవసరమైన వారికి మానవతా సహాయం చెయ్యటం వంటివాటితో పాటు మానవ హక్కులు పరిరక్షించటానికి కృషి కూడా ఐరాస ఆధ్వర్యంలో పెద్దగా జరగడం లేదు. అంతర్జాతీయ చట్టాలను నిలబెట్టే దిశగా ఆశించిన మేర ఆ సంస్థ అంతగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.అంతర్జాతీయ శాంతి కి ముప్పు ఉందా లేదా దురాక్రమణ చర్య ఉందా అని నిర్ణయించడానికి ఏర్పాటైన 15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలి సభ్యులు వుంటారు. అంతర్జాతీయ శాంతి భద్రతలు కాపాడటం ఈ మండలి ముఖ్య భాద్యత. వీరంతా ఒక్కో ఓటును కూడా కలిగి ఉంటారు.వీరు ఆదేశించిన నిర్ణయాలను అన్ని సభ్యదేశాలు పాటించాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ భద్రతామండలి అంతర్జాతీయ శాంతిభద్రతలను పరిరక్షించటానికి లేదా పునరుద్ధరించటానికి అంక్షలు విధించటానికి లేకుంటే బల ప్రయోగం చేసి కాపాడే అధికారాన్ని సైతం కలిగి వుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఈ భద్రతామండలిలో సభ్యులుగా మనకు అత్యంత శత్రువైన పాకిస్థాన్‌తో సహా పన్నెండు దేశాలు వున్నాయి. అవి అల్జీరియా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, గయాన, పనామా, రిపబ్లిక్ కొరియా, రష్యా, సియెర్రా లియోన్, స్లోవేనియా దేశాలు వున్నాయి. అక్షరమాల ప్రకారం ఒక్కొక్క నెల ఒక్కో సభ్య దేశం మండలి అధ్యక్ష పదవిని నిర్వహించటం జరుగుతుంది.అయినా, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వ త సభ్యతం కలిగిన చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్‌లు. కాగా ఈ దేశాలు అతిముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఓటింగ్‌లో వీటో అధికారం కలిగి ఉన్నాయి. దాంతో ఈ ఐదు దేశాలు 'ఆడిందే అట పాడిందే పాట' అని చెప్పాలి. ఈ శాశ్వత సభ్యత్వం కలిగిన ఐదు దేశాలు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్రదేశాలుగా ఉండి ఆ యుద్ధంలో విజేతలుగా నిలిచాయి.నాటి నుంచి ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన సైనిక దళాలను నిర్వహిస్తున్నాయి. అలాగే, ప్రపంచం లోనే 10 అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల జాబితాలో ఈ ఐదు దేశాలు వున్నాయి. ఇంకా అనేక మౌలిక సిద్ధాంతాలతో ఏర్పాటైన ఈ ఐక్యరాజ్యసమితిలో సుమారు పదివేల మంది ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయినప్పటికీ యుద్ధం పేరుతో రగులుతున్న పలు దేశాల్లో జోక్యం చేసుకోవటానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రాలేని స్థితి. కారణం ఈ ఐదు శాశ్వత సభ్యదేశాలు 'తానా అంటే తందాన అనటమే' అనే ఆరోపణలు వున్నాయి. 2019 జూన్ 13న ఐక్యరాజ్యసమితి వచ్చే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక నివేదికను సుస్థిర పరిచే అజెండాని వేగవంతం చెయ్యటానికి సంతకాలు చెయ్య టం జరిగింది. అయితే, సభ్య దేశాలు 2025 నాటికి కూడా సభ్యత్వం చెల్లింపులో జాప్యం చేసిన కారణంగా సమితి ఆర్థిక సంక్షోభంలో వుంది.వీటిలో ముఖ్య సభ్య త్వం కలిగిన యునైటెడ్ అమెరికా తరచూ కావాలని యునైటెడ్ నేషన్స్‌ని ప్రభావితం చెయ్యటానికి సభ్యత్వ చెల్లింపుల్లో ఆలస్యం చేయటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుకరించి సభ్యత్వం చెల్లించటంలో అల క్ష్యం చెయ్యటం జరుగుతోంది. ఫలితంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. చివరికి మొత్తం 193 సభ్య దేశాలకుగాను గత మే19 నాటికి కేవ లం 61 దేశాలు తమ బకాయలను పూర్తి గా చెల్లించటంతో కొంత ఆర్థిక స్థితి మెరుగయ్యింది. శాశ్వత సభ్యత్వం వున్న ఐదు దేశాలు మానవాళికి ముప్పు కలిగించే యుద్ధం సంభవించినప్పుడు దానిని నివారించేందుకు జోక్యం చేసుకోవు. కారణం వాటి ఆయుధ ఉత్పత్తుల వ్యాపారం జో రందుకోవాలనేది దాని వెనుక వున్న ప్రధాన లక్ష్యం అన్నది నిపుణుల విశ్లేషణ. ఇవి అన్నీ పరిశీలిస్తే యుద్ధాన్ని ఆపలేని ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసినట్టే కనిపిస్తున్నది. 'ఎవరి దారి వారి ని వారు చూసుకోమనే' ఉద్దేశ్యంతో వున్న ఆ అంతర్జాతీయ సంస్థ 'వుంటేమి లేకుంటే నేమి' అని అనేక దేశాలు ప్రశ్నిస్తున్నాయి.

# ఐదు గ్రామాల అంతులేని గోస



రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్య గురించి ప్రజలు గోసపడితే ఆశ్చర్యపోనవసరం లేదు. అది సర్వసాధారణం. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌కు మధ్య కొన్ని గ్రామాల విషయంలో సమస్య తలెత్తినప్పుడు రెండు దేశాలు సామరస్యం గా పరిష్కరించుకున్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసిన ఐదు గ్రామాల ప్రజలు మాత్రం స్వదేశంలో పరాయివాళ్లుగా, ద్వితీయ శ్రేణి పౌరులుగా నివసిస్తున్నారు. అందరూ ఉన్నా అనాథలుగా బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. వాళ్లు సాంకేతికంగా ఆంధ్రాలో ఉన్నప్పటికీ మానసికంగా తెలంగాణలోనే ఉన్నారు. విభజనకు పూర్వం భద్రాచలంలో అంతర్భాగమైన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలకు భద్రాచలంతో పేగుబంధం ఉన్నది. అశాస్త్రీయంగా ఏపీలో కలిపిన ఈ గ్రామాలు పోలవరం ముంపు జాబితాలో, ప్యాకేజీ జాబితాలోనూ లేవు. అశాస్త్రీయంగా ఈ గ్రామాలను విలీనం చేయడం వల్ల దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. భద్రాచలం నుంచి పర్ణశాలకు వెళ్లాలంటే ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 9 కిలోమీటర్లు ప్రయాణించాలి. దీంతో భద్రాచలం నుంచి పర్ణశాల వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే భద్రాచలం నుంచి అంబులెన్స్ రావడం లేదు. ఆంధ్రా నుంచి రావాలి. అందుకు కొన్ని గంటల సమయం పడుతుంది. జిల్లా కేంద్రమైన పాడేరుకు వెళ్లాలంటే రెండు ఘాటు రోడ్లు దాటుకుంటూ 420 కిలోమీటర్లు ప్రయాణించాలి. అత్యవసర సేవల కోసం 80 కిలోమీటర్లు ప్రయాణించి చింతూరులోని ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తున్నది. ఏదైనా సమస్య వచ్చి ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లాలంటే నియోజకవర్గ కేంద్రమైన రంపచోడవరానికి 150 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తున్నది. మన రాజ్యాంగ పీఠికలో మనది ప్రజాస్వామ్య దేశమని ఉంటుంది. కానీ, ఆ గ్రామాల్లో ప్రజాస్వామ్యం లేదు, పాలన అసలే లేదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఈ గ్రామాల్లో ప్రచారం చేయరు. ఈ గ్రామాల్లో ఓ ట్లు అడగటానికి రారు. ఒకవేళ రావాలనుకున్నా హెలికాప్టర్ తప్ప, వేరే మార్గం లేదు. ఈ గ్రామా ల ప్రజలు నాయకులకు సమస్యలు విన్నవించుకునే పరిస్థితి ఉండదు. ఒకవేళ ఎంపీని కలవాలంటే 2 రోజులు ప్రయాణం చేయాల్సిందే. ఇదే కాక ఈ సాంకేతిక సమస్య వల్ల భద్రాచలం అభివృద్ధి సైతం కుంటుపడుతున్నది. భద్రాచలంకు ఒకవైపు గోదావరి మూడు వైపులా ఆంధ్ర ఉండటం వల్ల పట్టణంలో డంపింగ్ యార్డుకు జాగ లేక గత పదకొండేండ్లుగా గోదావరి నదిలోనే చెత్త వేస్తున్నారు. దీంతో గోదావరితోపాటు భద్రాచలం పట్టణంలోని కొన్ని కాలనీలు కాలుష్యమయం అవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఈ గ్రామాల విద్యార్థుల చదువులు భద్రాచలంలోనే కొనసాగాయి. అనాలోచితంగా తీసుకున్న విలీన నిర్ణయం మూలంగా ఇప్పుడు ఆ విద్యార్థులు స్థానికేతరులు అవుతున్నారు. పుట్టి పెరిగిన ఊరిలో సైతం సాంకేతికంగా స్థానికేతరులు అవ్వడంతో ఎటుకాని పక్షులు అవుతున్నారు. ఆంధ్రాలో ఈ గ్రామాల ప్రజలను పరాయివాళ్లుగా చూస్తున్నారు. స్వరాష్ట్రంలో సాంకేతికంగా వెలివేయబడి 11 ఏండ్లుగా నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ ఐదు గ్రామాల ప్రజలే కాదు, భద్రాచలం రామయ్య ఆల యం కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. రామయ్య 14 ఏండ్ల వనవాసం తర్వాత పట్టాభిషిక్తుడయ్యాడు. కానీ, 11 ఏండ్లుగా ఆ ఐదు గ్రామాల ప్రజలు వనవాసమేగుతున్నారు. గొల్లకొండ నవాబు అబుల్ హసన్ కుతుబ్ షాను ఎదిరించి ఆనాడు భక్తరామదాసు ఆలయాన్ని నిర్మించి సీతారాములకు ఆభరణాలు చేయించాడు. మాన్యం భూములు, ఆస్తులు సైతం నెలకొల్పాడు. కానీ, నేడు ఆ ఆస్తులను శ్రీరాముడి భద్రాచల ఆలయం అనుభవించలేని దుస్థితి దాపురించింది. కనుల పండువగా బాల రాముడికి అయోధ్యలో అత్యంత భవ్యమైన రామాలయం ఏర్పాటైంది. కానీ, మన భద్రాచల శ్రీరాముడి మాన్యం మాత్రం రాముడికి దక్కడం లేదు. వనవాసంలో అత్యంత ఎక్కువ కాలం రెండున్నర ఏండ్లు మన భద్రాచలం లోనే సీతారాములు గడిపారని పురాణాలు చెప్తున్నాయి. భద్రాచలం సీతారాముల ఆలయం తెలంగాణలోనే ఉంది. కానీ, రాములవారి 917 ఎకరాల భూములు మాత్రం ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీల్లో ఒకటైన పురుషోత్తపట్నంలో ఉన్నాయి. ఆ ఐదు గ్రామ పంచాయతీలు ఏపీలో ఉండటం వల్ల భద్రాచలం ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. రావణుడు సీతమ్మను ఎత్తుకెళ్తుంటే రావణున్ని ఎటపాక గ్రామంలోనే జటాయువు అడ్డుకుంది. ఉష్ణ గుండం వద్ద సీతమ్మ తల్లి స్నానమాచరించిన పవిత్ర స్థలం గుండాల గ్రామం వద్దనే ఉంది. వీటన్నింటిపై పక్క రాష్ట్రానికి అధికారాలు ఉండటం, తెలంగాణకు వాటిపై అధికారం, పట్టు లేకపోవడంతో భద్రాచల ఆలయ అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, పర్యవేక్షణ కొరవడుతున్నది. ఆలయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నది. సీతారాములు నడియాడిన ఆ ఐదు గ్రామాల్లో ఒక్కో గ్రామంలో ఒక్కో ఆనవాలు ఉన్నది. శ్రీరాముడి ఆలయాన్ని ఒక రాష్ట్రంలో, రాముడి మాన్యం, ఆనవాళ్లు మరొక రాష్ట్రంలో పెట్టి ఆలయానికి, ఆస్తులకు సంబంధం లేకుండా చేయడం శ్రీరాముడికి ద్రోహం చేయడమే అవుతుంది. శ్రీసీతారాముల ఆనవాళ్లను, వాళ్లు నడయాడిన ప్రతీ అడుగును ఒకే రాష్ట్రంలో ఉంచితే వాటిని ఒక పర్యాటక ప్రదేశంగా మలచవచ్చు. భద్రాచలాన్ని ఒక ఆధ్యాత్మిక నగరంగా మార్చే గొప్ప అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల భద్రాచలం, సాక్షాత్తు శ్రీరాముడే నిస్సహాయతకు గురవుతున్న దౌర్భాగ్యపు పరిస్థితి ఇది. ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కళతప్పి బోసిపోయింది. ఇక్కడి ప్రజలు పదకొండేండ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయారు. ఐదు గ్రామాల్లో పర్యటించిన వ్యక్తిగా ప్రజల గోసను, ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని చూసి నేను చలించిపోయాను. ఇంతటి అమానవీయ నిర్ణయంపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష చేసి, ఆ ఐదు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలి. ఇది రాజకీయ సమస్య కాదు. పార్టీల లొల్లి కాదు. ఇదొక మానవీయ సమస్య, సామాజిక సమస్య. ఆ మేరకు, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మానవీయ కోణంలో ఆలోచించి, ప్రజాభీష్టం మేరకు ప్రధానమంత్రితో చర్చించాలి. ప్రధాని, ఏపీ ముఖ్యమంత్రి పెద్ద మనసుతో వారికి స్వాతంత్ర్యం కల్పించి ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలి.

# నాటో ఆయుధ పూజ!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్%-%ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే – నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరఫున దృఢంగా నిలబడ తామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట. సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లోవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తు న్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయు ధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మున్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది. అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఊదరగొడుతున్న నాటో... ఆ భయాందో ళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది. ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జెగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి.**

**స్థానిక పోరులో అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా.**

**నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు...**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కే గార్డెన్స్ లో సంస్థాగత ఎన్నికల పై ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన, రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్తలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారనీ మండిపడ్డారు. గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి,గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని, కొన్ని గ్రామాలలో ఇప్పటికి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాకు ఎమ్మెల్యే ఉన్నాడులే మన కోసం తిరుగుతాడు అనుకుంటారనీ అన్నారు. అలాంటి ఆలోచన మంచిది కాదన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలపై నోరు విప్పకుంటే మీకే నష్టం జరుగుతుందన్నారు.ఎన్నికల ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలవడానికి కార్యకర్తలు అభిమానులు ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని అన్నారు. మీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను గెలవాలన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు మినిపల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, తిరుపతిరెడ్డి, గండు సంజీవ్ సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానాయక్ దామోదర్ రావు, అరె సంతోష్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు కదర్ల శ్రీనివాస్ రాజేశ్వర్ రెడ్డి,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజానావేనా సదయ్య,చిలుక సతీష్,బొజ్జ శ్రీనివాస్, భూషణవేణి సురేష్ గౌడ్, బొంకూర్ అవినాష్, మాజీ జడ్పీటీసీలు,బొద్దుల లక్ష్మణ్, రామూర్తి, రాజేందర్, చింతపండు సంపత్, శ్రీగిరి శ్రీనివాస్, దుగ్యాల సంతోష్ రావు, మాజీసర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దుర్గం ప్రమీల నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకం

**కవి, రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల– నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేశ్ అన్నారు. ఇటీవల దుర్గం ప్రమీల– నగేష్ దంపతులు ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నూతనంగా ప్రారంభించిన సమతా గ్రంథాలయానికి ఆయన కొన్ని పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గం ప్రమీల– నగేష్ దంపతులు ప్రజల్లో జ్ఞానాన్ని పెంపొందించే దిశగా వారి ఇంటినే లైబ్రరీకి కేటాయించి స్ఫూర్తివంతమైన ఆదర్శవంతమైన పనిని చేపట్టారన్నారు. నిత్యం బాల బాలికలు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ, గ్రంథాలయానికి వస్తున్నటువంటి విద్యార్థులకు ప్రతిరోజు ప్రోత్సాహక నగదు బహుమతిని ఇస్తూ వారి ఆలోచన పుస్తక పఠనం వైపు మళ్లించే విధంగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ స్నేహ సాహితీ గ్రంథాలయం తరఫున కొన్ని పుస్తకాలను విరాళంగా వస్తున్నట్లు తెలిపారు. అక్కడి పరిసర ప్రాంతపు యువత విద్యార్థినీ విద్యార్థులు పెద్దలు అందరూ చదువుకునే విధంగా వారు చూడాలని తెలిపారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ తమను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ,నేడు సమత గ్రంథాలయానికి పుస్తకాలని బహుకరించిన ఏలేశ్వరం వెంకటేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ ఇదే విధంగా అండగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఖని మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం ):**రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు.శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కెట్‌ను సందర్శించారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి ద్వారా మంజూరైన రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని,ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ,షెడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన వాణిజ్య వాతావరణం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇందుకోసం తగిన సలహాలు సూచనలు అందజేశారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**జీఎల్ బికే ఎస్ రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ**



**అగ్నిదార న్యూస్,( రామగుండం)** దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని జీఎల్ బికే ఎస్ రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ పిలుపునిచ్చారు.ఆదివారం గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మిక చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ,కనీస వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధన,దేశ రక్షణ కోసం జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు.మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని,ఉపాధి అవకాశాలను కల్పించాలని 8గంటల పని దినాన్ని పరిరక్షించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.సింగరేణిలో పనిచేస్తున్న సంఘటిత,అసంఘటిత కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షు లు ఈ నరేష్, కార్యదర్శి గుండేటి మల్లేశం,రామగుండం రీజియన్ నాయకులు ఐ.రాజేశం,ఎస్.ప్రసాద్,చింతల శేఖర్,ఎం.కొమరయ్య,ప్రభాకర్,ఎన్ సి బాబు,పి.మొందయ్య,ఎడ్ల రవికుమార్ పాల్గొన్నారు.

## అంబాల కిరణ్ కుమార్ కు పరామర్శ

**టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరామర్శ**



**అగ్నిధార న్యూస్, ( జమ్మికుంట) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని మడిపెల్లి గ్రామానికి చెందిన టి జి పి ఏ రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అంబాల కిరణ్ కుమార్ తల్లి అంబాల వజ్రమ్మ దశదినకర్మ కు ఆదివారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు స్వగ్రామం ఇంటికి వెళ్లి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం పరామర్శించి మనో ధైర్యం నింపి కుటుంబ సభ్యులకు టి జి పి ఏ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పేరెంట్ శనిగరపు కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ లో సిసి రోడ్డు గుంతల మయం...

## వర్షం వస్తే నీరు రోడ్డు పై...

**రోడ్డు పై వెళ్ళే వాహన దారులు, ప్రజలకు ఇబ్బందులు.**

**గుంతల రోడ్డు ను రిపేర్ చేయాలి...రోడ్డు పై నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి...**

**సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్ జనగామ లోని ప్రభుత్వ హాస్పిటల్ రోడ్డు నాణ్యత లోపం వల్ల గుంతలు పడి వర్షం వస్తే నీరు రోడ్డు మీద నిలుస్తుందని, దీని వల్ల ఇట్టి రోడ్డు పై వెళ్ళే వాహన దారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనుక కార్పొరేషన్ అధికారులు స్పందించి ఇట్టి రోడ్డు పై వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పై పడిన గుంతలను పూడ్చి వేసే విధంగా చర్యలు సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇట్టి రోడ్డు పై నీరు నిల్వ వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారినపడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా శంఖుస్థాపన చేయడమా

- 17నెలలకు పైసలు కట్టి గొప్పలు చెప్పుకుంటుండ్లు
- మంత్రి స్థాయి మరిచి మాట్లాడటం విడ్డూరమే
- మోసం చేయడం ఎమ్మెల్యేకు వెన్నతో పెట్టిన విద్య
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఫైర్

**అగ్నిధార న్యూస్ మంథని :** ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి వయా తాడిచర్ల మీదుగా నిర్మించే రహదారికి కిషన్ రావుపల్లి వద్ద రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్న మంత్రి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేయడం విడ్డూరంగా ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆదివారం మల్హర్ మండలం తాడిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. మంథని ఎమ్మెల్యేలో మార్పు వస్తుందని అనేక విషయాలను ఈ సమాజం, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఓట్లు వేసి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు మంత్రిగా అవకాశం కల్పించిన ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. 2023వ సంవత్సరం 09వ నెలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేజ్1 క్లియరెన్స్‌కు ఆర్డర్ కాపీ తీసుకువస్తే 10వ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఈ క్రమంలో తాము ఫారెస్ట్‌కు చెల్లించాల్సిన రూ.4.70కోట్లు చెల్లించలేకపోయామన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ఆ డబ్బులు చెల్లింపుకు 17నెలలు ఆలస్యం చేశాడని అన్నారు. ఫారెస్ట్‌కు డబ్బులు చెల్లించినప్పటికి ఈరోజు వరకు ఫారెస్ట్ క్లియరెన్స్ రాలేదన్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా ఇక్కడ పనులు ప్రారంభం చేస్తున్నట్లుగా శంఖుస్థాపన చేసి ప్రజలను మరోసారి మోసం చేశారని ఆయన అన్నారు. ఈ రహదారి నిర్మాణం చేస్తే 23కిలోమీటర్ల దూరబారం తగ్గుతుందని మంథని ఎమ్మెల్యే చెప్తున్నారని, మరి 17నెలలు ఆలస్యం చేసి ఈ భారం ఎవరిపై వేయాలే..ఇందుకు ఎవరు బాధ్యులుగా శిక్ష భరించాలో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలన్నారు. ఆనాడు రూ.30కోట్లు మంజూరీ చేయించి పనులు పూర్తి చేశామని, కానీ కేవలం ఏడు కిలోమీటర్లు మాత్రమే ఫారెస్ట్ అనుమతి లేక ఆగిపోయిందన్నారు. ఆ ఏడు కిలోమీటర్ల పనులు పూర్తి చేసేందుకు మంత్రిగా 17నెలల కాలం వృధా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కొత్తగా అభివృద్ధి పనులు కాకున్నా, ఓ జీఓ తీసుకురాకున్నా ఆగిపోయిన పనులకు శంఖుస్థాపన చేయడం మంథని ఎమ్మెల్యేకే చెల్లుబాటు అవుతుందన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతోనే గొప్పగా పనులు చేస్తున్నామని చెప్పుకోవడానికే ఈ శంఖుస్థాపన చేశారని, స్థానిక నాయకులకు చిత్తశుద్ధి ఉంటే నాగులమ్మ గుడి నుంచి తాడిచర్ల వరకు శిథిలమైన రోడ్డును వేయించేలా మంత్రిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే అందుగులపల్లి వద్ద ఆగిపోయిన రహదారి పనులను పూర్తి చేయించాలన్నారు. ఈనాడు తాడిచర్లను డేంజర్ జోన్ అంటూ మాట్లాడుతున్నాడని, మంత్రిగా డేంజర్ జోన్ క్లియర్ చేయించే సత్తా మంత్రికి లేదా అని ప్రశ్నించారు. ఓ వైపు ముఖ్యమంత్రి, మరోవైపు ఉపముఖ్యమంత్రితో నిత్యం తిరిగే మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం ఈ ప్రాంత ప్రజల ఓట్లకే ఆ కుటుంబం అలవాటు పడిందని, ఎన్నికలు, ఓట్లు వస్తేనే ప్రజలు, పథకాలు, అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. రెండు రోజుల క్రితం మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో కొయ్యూర్‌లో ట్రాన్స్‌పార్మర్ రిపేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని, ఒక మంత్రి స్థాయిలో ఉండి ట్రాన్స్‌పార్మర్ సెంటర్ తీసుకురావడమేంటని ప్రశ్నించారు. మంత్రిగా ఓ ఐటీ కంపెనీనో, ఓ ఇండస్ట్రీనో తీసుకురావాలే కానీ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రం ఏర్పాటు చేస్తామనడం మంత్రి అవివేకానికి నిదర్శమనమన్నారు. ఇప్పటికైనా మల్హార్ మండల ప్రజలు చైతన్యవంతులై మంథని ఎమ్మెల్యే మాటలకు మోసపోకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# మైసమ్మ బోనాల జాతరలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే దంపతులు





**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైసమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లి గుడికి చేరుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే ఈ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "తెలంగాణ సంప్రదాయాలకు ప్రతిరూపమైన బోనాల పండుగ మా ప్రజల అష్టైశ్వర్యాలకు సంకేతం. మైసమ్మ తల్లిని పూజించడమూ, బోనాలను సమర్పించడమూ మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనం," అన్నారు. ఆలయ ప్రాంగణం సంప్రదాయ సంగీతం, డప్పులు శివన్నల ఊరేగింపులతో సందడిగా మారింది. అంతేకాకుండా కార్యక్రమ నిర్వాహకులకు ఎమ్మెల్యే గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా, అభివృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి అమానుష చర్య

## దాడిని తీవ్రంగా ఖండించిన కల్వకుర్తి జర్నలిస్టులు,ప్రజా సంఘాల నాయకులు

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ నగరంలోని మహా న్యూస్ టీవీ ఛానల్ ప్రధాన కార్యాలయంపై గత రెండు రోజుల క్రితం జరిగిన దాడిని ఆదివారం కల్వకుర్తి జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రజాసంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ నుంచి మహబూబ్ నగర్ చౌరస్తాలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించే మీడియాపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణించారు. మహా న్యూస్ టీవీ ఛానల్ పై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుండాలను తక్షణమే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే ఛానల్ యాజమాన్యాలతో వివరణ కోరాలే తప్ప ఇలాంటి దాడులు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. మహా న్యూస్ టీవీ ఛానల్ యాజమాన్యానికి కల్వకుర్తి జర్నలిస్టులతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఈ సందర్భంగా



సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్,సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు మ్యాకల రాజేందర్,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శ రాములు, జర్నలిస్టులు నాగేష్,తస్లీమ్, కోటేశ్వర్ యూసుఫ్ బాబా, భాస్కర్ శంకర్ శ్రీను జహీర్ అశోక్ హసన్ మల్లేష్ ప్రసాద్ రమేష్ బాలరాజు,బాల్ జంగయ్య,దేవ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సి అందజేత

## ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన ఆరిఫ్ కుమార్తె సమ్రీన్ బేగం గుండె శస్త్ర చికిత్స లో భాగంగా మెరుగైన వైద్యం కోసం నిమ్స్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించగా 20 లక్షల రూపాయలు అవుతుందని కొటేషన్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ మరి మరియు స్థానిక నాయకుల తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడంతో వారు సంబంధిత అధికారులతో మాట్లాడి, 5,00000 లక్షల రూపాయలు ఎ ల్ ఓ సి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి ద్వారా బాధిత కుటుంబానికి అందించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఏ.అజీజ్, అశోక్ బాబు రవీందర్ గౌడ్ భాగం మహేష్, మల్లేష్ జాఫర్ చింతకాయల లక్ష్మణ్, సయ్యద్ గౌస్ పులిజాల విష్ణు,అంతారం శివ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామానికి చెందిన వంకూరి నర్సింహా తండ్రి పెంటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి 3,000 రూపాయలు అందజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నరోత్తమ్ రెడ్డి, ఎర్ర జనార్దన్ రెడ్డి, మండ్ల వెంకటయ్య బత్తుల బాలకుమార్ గౌడ్, నాయకులు, గుమ్మడి రాజు బ్రహ్మ చారి, గోసికె గిరి, గోసికె మధు ఎర్ర ప్రదీప్ రెడ్డి బందరి రాములు మధూరి శ్రీను మల్తుంకర్ నగేష్,నిలకంటి శేఖర్,పిరికిరాల కృష్ణ గుమ్మడి రామకృష్ణ,గొల్ల రాజు, చినుకుంట్ల రాజు,బత్తుల బాలకృష్ణ, గోసికే శ్రీను,, గోసికె మల్లేష్, పిరికిరాల రవీందర్ ఉదరి కృష్ణయ్య ఉదరి పార్వతాలు, పిరికిరాల శిలారి వంకూరి శ్రీరాములు. కుమ్మరి యాదయ్య ఈర్లపల్లి జంగయ్య, గోస్కె జంగయ్య, చలిచిమల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో తండాలో హైమాస్టు లైట్లు ప్రారంభం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడుగుల మండలం జర్పుల తండా గ్రామపంచాయతీ లోని జర్పుల తండా మరియు జంగు తండ గ్రామపంచాయతీలో ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో 3 లక్షల రూపాయల తో సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్స్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తండాలలో విద్యుత్ స్తంభాలకు మరియు హైమాస్టు లైట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి,సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ కి తండా ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో, లక్య నాయక్ తిరుపతి రెడ్డి, తండా కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత ఉపకరణాల దరఖాస్తు గడువు జులై 5 వరకు పెంపు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రాష్ట్రంలో దివ్యాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాల కోసం దరఖాస్తు దాఖలు చేసుకునేందుకు గడువు జులై 5 వరకు పొడిగించినట్లు దివ్యాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు, వ్యాపార వాహనాలు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, వీల్‌చైర్లు తదితర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జులై 5 వరకు దరఖాస్తు గడువు పెంచామని, అర్హులైనవారు టీజీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ప్రశ్నిస్తే మీడియాపై దాడులా..?

### మహా న్యూస్ కార్యాలయం పై దాడి పట్ల తీవ్ర ఖండన

### తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సమాజంలో నాలుగో స్తంభంగా వెలుగొందుతున్న మీడియా ప్రశ్నిస్తే బిఆర్ఎస్ శ్రేణులు దాడులు చేస్తారా? అని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహా న్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేసిన వైనంపై ఆయన ఘాటుగా స్పందించారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారనీ టీవీల్లో జరిగిన ఈ హింస ఖండాలు చూస్తే సిగ్గనిపిస్తుందని అన్నారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారనీ దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయనీ ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి గానే పరిగణించాలన్నారు. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాననీ కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చునీ వివరణ కోరవచ్చునీ, ఖండన అడగవచ్చునీ ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను. డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో మీడియాపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ శివాంజనేయస్వామి ఆలయానికి రూ. 50లక్షల నిధులు



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు నర్సింగాయి పల్లి శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు పట్ల ఆదివారం కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం.రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ మంత్రి.కొండా సురేఖ,వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నర్సింగాయపల్లి దేవాలయానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ,స్థానిక మాజీ కౌన్సిలర్ పరశురాంలు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మెయిన్ రోడ్డుకు దేవాలయం ఉండడం పెద్ద ఎత్తున ఈ దేవాలయానికి భక్తులు భవిష్యత్తులో వస్తారని, ఆశించి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,ప్రకాష్,శివాంజనేయ స్వామి టెంపుల్ అధ్యక్షులు రుక్మా రెడ్డి, వడ్డే రాజు,వెంకట స్వామి మహేష్ దశరథం వసీం ఈశ్వర్ బొప్పల రాములు, శివ కుమార్,శ్రీరాములు, శ్రీకాంత్ కాలనీ ప్రజలు పాల్గొని పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి కృషి

**తుల్జా భవాని మాతా దేవాలయ నిర్మాణానికి**
**1,00,000 ఒక లక్ష విరాళం అందజేత**
**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్**
**ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం కానుగు బావి తండాలో నూతనంగా నిర్మాణంలో ఉన్న తుల్జా భవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తండా ప్రజల కోరిక మేరకు 1,00,000 ఒక లక్ష రూపాయల చెక్ విరాళంగా అందజేసిన టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా టాస్క్ సిఓఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయాలలో ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు దోహదం చేస్తాయని, దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుపుతూ, ప్రజలందరిపై తుల్జాభవాని మాతా ఆశీస్సులు ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు పాడి పంటలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నూతన దేవాలయ నిర్మాణానికి అడిగిన వెంటనే తన వంతు సహాయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఒక లక్ష విరాళంగా ఇచ్చి ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారిపై ఎల్లపుడు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరు కుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్,ఉప సర్పంచ్ నేనావత్ పాండు నాయక్, కేతావత్ బిచ్యా నాయక్, ఎన్.నర్సింగ్, ఎన్. దేవుల ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు తదితరులు పాల్గొన్నారు.

# నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం









**సురక్షి తమైన త్రాగు నీటిని అందించడమే**
**లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు**
**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్**
**ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కు చెందిన ఎర్రబిక్య తండా లో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఎర్రబిక్య తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 1,50,000 లక్షా యాభై వేలతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని తండా వాసులతో ప్రారంభించడం జరిగింది. తండా వాసులకు రక్షిత త్రాగు నీటిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,మేము గత కొన్ని సంవత్సరాల నుండి ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి తండా,గ్రామాలలోని ప్రజలకు సురక్షిత మంచి నీటిని అందించి,పూర్తి ఆరోగ్యవంతమైన తండాలు గ్రామాలతో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందించడమే లక్ష్యంగా మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని, నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతినిరుపేద కుటుంబానికి తోడుగా ఉండేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానని తెలియజేశారు. అనంతరం తాండ వాసులు మాట్లాడుతూ చాలా రోజులుగా త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతూ అనారోగ్యం పాలవుతున్నారని,మా సమస్యని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన వెంటనే స్పందించి లక్షా యాభై వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన సుంకిరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, సీనియర్ నాయకులు మాలేపల్లి బొబ్బిలి రాజశేఖర్,కృష్ణ స్థానిక నాయకులు బిచ్య,మోత్య,సక్రు, హను మంతు,నంగ్రియ,గంగ్య, హర్య,రాములు శ్రీను పండు రమేష్ భాస్కర్, సికిందర్, శివ లాలు శ్రీను కుమార్ చిన్న భాస్కర్ వినోద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య ఒంటరి మహిళలకు మూడు వేలు ఆర్థిక సాయం

**ఇక ముందు కూడా సహాయం అందిస్తామని**
**నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ హామీ.**

**అగ్ని దార న్యూస్,( రామగుండం)** గోదావరిఖనిస్థానిక విఠల్ నగర్ కు చెందిన మేకల సరోజ ఒంటరి మహిళ అమ్మానాన్నలు చనిపోయారు, తనకి పెళ్లి కాలేదు. కూలి పని చేసుకుంటూ జీవన సాగించే తనకి గత రెండు సంవత్సరాలు గా కిడ్నీ లివర్ సమస్య తో బాధపడుతున్నది. ఈ మధ్యలో సమస్య ఎక్కువైనది. కరీంనగర్ లోని ఆస్పత్రిలో చూపించుకుంటున్న తనకి నా అనే వాళ్ళు ఎవరూ లేరు. చెల్లి పిల్లలు అప్పుడప్పుడు ఆదుకుంటున్న మేకల సరోజ 50 సంవత్సరాలు ఇప్పుడు నడవ లేని పరిస్థితిలో ఉంది. కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్న తన విషయం తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ తక్షణ సాయం కింద నీడ మన 100 రూపాయలు సమాజం కోసం గ్రూప్ నుండి 3000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ మేకల సరోజనకీ అన్నం, కూరలు వీధిలో వాళ్ళు ఎవరి దయ తలిస్తే వారు పెడుతున్నారు. దీంతో ఒక పూట తినడం ఒక పూట తిండి లేకుండా ఉంటున్నాని సరోజ ఏడుస్తూ తెలుపుతున్నది అన్నారు. అందుకే నీడ తరుపున 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించామని. ముందు కూడా తన చికిత్సపరంగా తప్పకుండా సాయం అందిస్తామని తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తనకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లేర్ల రమేష్ గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## సాయి చందు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు

**ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వనపర్తి జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం అమరచింత గ్రామంలో కీర్తిశేషులు మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు వర్ధంతి సందర్భంగా గ్రామంలో విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా సాయి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కడ్తల్ పి ఎ సి ఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా, తలకొండపల్లి సర్పంచ్ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బుచ్చి బాబు తది తరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డల కృషిని ప్రస్తావించి వారి అభివృద్ధిని అభినందించిన పీఎం



**అగ్నిధార న్యూస్,( రామగుండం)::** మన్ కి బాత్ కార్యక్రమం వేదికగా తెలంగాణ ఆడబిడ్డల కృషిని ప్రస్తావించి, వారి అభివృద్ధిని అభినందించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒకప్పుడు రోజు కూలీ చేసుకుంటు కష్టపడిన భద్రాద్రిలోని గిరిజన ఆడబిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి, చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అలాగే శానిటరీ పాడ్స్ కూడా తయారు చేసి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. వీరి విజయం దేశంలో ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని ప్రదానమంత్రి అన్నారు. టి వి లో వచ్చే ప్రసంగంను సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ మాతంగి రేణుక ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ నాయకులు కొమ్ము శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్, మంద శ్రీనివాస్, అడ్డూరు రాజేష్, నవీన్ కుమార్, నాయకులు మల్లేష్, సదానందం పాల్గొన్నారు.

## అంబాల కిరణ్ కుమార్ కు పరామర్శ

**టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు**

**అగ్నిధార న్యూస్, ( జమ్మికుంట):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని మడిపెల్లి గ్రామానికి చెందిన టి జి పి ఏ రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అంబాల కిరణ్ కుమార్ తల్లి అంబాల వజ్రమ్మ దశదినకర్మ కు ఆదివారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మధు స్వగ్రామం ఇంటికి వెళ్లి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం పరామర్శించి మనో ధైర్యం నింపి కుటుంబ సభ్యులకు టి జి పి ఏ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పేరెంట్ శనిగరపు కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'మనుస్మృతి' పేరుతో మహిళల హక్కులను హరించే కుట్ర.. మండిపడిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు





కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని, మహిళా హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ఘోర ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా బీజేపీ వాళ్ళకి రాజ్యాంగం కాదు, మనుస్మృతి కావాలి. మహిళల హక్కులను తొలగించే ప్రయత్నమే ఇది. ఈ మధ్య ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హొసబాలే 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించాలంటూ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే.. బీజేపీది భయంకరమైన భావజాలం అని రేఖ పేర్కొన్నారు. అంతేకాదు మనుస్మృతిలో మహిళల పరిస్థితి ఎలా ఉండేదో వివరించారు రేఖ. అమ్మాయిలను చదువుకోవడానికి అనుమతించేవారు కాదని, ఆస్తి మీద హక్కు లేదని,. వింతతువులకు పెళ్లి చేయడంపై నిషేధం ఉండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రేమ వివాహం చేసుకోవడం.. ఉద్యోగం చేయడం, స్వేచ్ఛగా జీవించడం వంటి వాటిని మనువాదులు నేరంగా పరిగణించేవాళ్లని రేఖ తెలిపారు.

**డిమాండ్లు ఇవే**

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛను కల్పించిందని రేఖ అన్నారు. ఆర్టికల్ 14: సమానత్వం, ఆర్టికల్ 15: లింగ వివక్షను నిషేధించడం, ఆర్టికల్ 16 : సమాన ఉద్యోగ అవకాశాలు, ఆర్టికల్ 21: వ్యక్తిగత గౌరవం, స్వేచ్ఛతో జీవించే హక్కును రాజ్యాంగం మనకు ప్రసాదించిందని ఆమె వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆమె కొన్ని డిమాండ్లు బీజేపీ ముందుంచారు. అవేంటంటే.. మహిళలకు రాజ్యాంగ హక్కులకు పూర్తి రక్షణ ఇవ్వాలి.

రాజ్యంగా ప్రవేశికలోని "సోషలిస్టు", "సెక్యులర్" పదాలను తొలగించకూడదని ఆమె బీజేపీని డిమాండ్ చేశారు. అంతేకాదు ప్రతి మహిళా తన హక్కుల కోసం మాట్లాడాలి. యువత రాజ్యాంగం మీద అవగాహన పెంచుకోవాలి. బీజేపీ ప్రోత్సహిస్తున్న మతపరమైన భావజాలాన్ని అడ్డుకోవాలి అంటే రేఖ పిలుపునిచ్చారు.




# మంచు విష్ణు కన్నప్ప.. రెండు రోజుల్లో ఎన్ని కోట్లంటే?


మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా థియేటర్లలోకి వచ్చిన కన్నప్ప బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. మొదటి రోజు రూ. 9.35 కోట్ల నికర వసూళ్లు సాధించింది. అయితే రెండో రోజు రూ.7 కోట్లకు పైగా రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో రెండు రోజుల్లో కలిపి ఇండియా వ్యాప్తంగా రూ. 16.35 కోట్ల నెట్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటించారు. కాగా.. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే జోరు కొనసాగితే విష్ణు మంచు కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కన్నప్ప నిలవనుంది. గతంలో మంచు విష్ణు చిత్రాలైన జిన్నా, మోసగాళ్లు సినిమాలకు చాలా తక్కువ వసూళ్లు వచ్చాయి. ఈ సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రలో మెప్పించగా.. మంచు విష్ణు తిన్నడు పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కనిపించింది. అంతేకాకుండా మోహన్ బాబు, అర్పిత్ రంకా, బ్రహ్మానందం, బ్రహ్మాజీ, శివ బాలాజీ, కౌశల్ మంద, రాహుల్ మాధవ్, దేవరాజ్, ముఖేష్ రిషి, రఘు బాబు, మధు కీలక పాత్రల్లో నటించారు.

# ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ -మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో టాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి

# ఓటీటీలో దూసుకెళ్తున్న తెలుగు క్రైమ్ డ్రామా!




చిన్న సినిమాలో ఓటీటీలో దూసుకెళ్తున్నాయి. థియేటర్స్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్ర సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. ఆ లిస్ట్‌లోకి ఇప్పుడు 23 మూవీ కూడా చేరింది. మల్లేశం'ఫేం రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా మే 16న థియేటర్స్‌లో విడుదలై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఇక రీసెంట్‌గా ఓటీటీలో విడుదలై మంచి వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఒకేసారి మూడు ఓటీటీల్లో ఈ చిత్రం ప్రీమియర్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్‌తో పాటు ఆహా, ఈటీవీ విన్‌లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ట్రెండింగ్‌లో ఉంది. అలాగే ఆహాలో ట్రెండింగ్ అవుతున్న టాప్ 10 సినిమాలో టాప్ 2 ప్లేస్‌లో ఈ చిత్రం ఉంది. 23 విషయానికొస్తే..1991లో చిలకలూరిపేటలో జరిగిన బస్సు దహనం సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సాగర్(తేజ) ఓ పల్లెటూరిలో ఉంటాడు. లోన్ తీసుకుని ఇడ్లీ బండి పెట్టుకోవాలనేది కోరిక. కానీ అప్పు దొరకదు. పొగాకు కూలీ సుశీల(తన్మయి)ని ప్రేమిస్తుంటాడు. పెళ్లి కాకుండానే ఈమెకు ప్రెగ్నెన్సీ వస్తుంది. ఆమెని పెళ్లి చేసుకుని ప్రశాంతంగా జీవించాలంటే డబ్బు కావాలి. దీంతో తన ఫ్రెండ్ దాస్‌తో కలిసి బస్సు దోపిడీ చేయాలని అనుకుంటాడు. కానీ అది అమలు చేసే క్రమంలో ప్రయాణికులు తిరగబడతారు. అనుకోకుండా నిప్పంటుకుని 23 మంది సజీవ దహనం అయిపోతారు. తర్వాత ఏమైంది? కోర్టు ఏం తీర్పు ఇచ్చిందనేదే మిగతా స్టోరీ.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జోరు.. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



# ఫ్యాన్స్‌కు రష్మిక అదిరిపోయే ఆఫర్.. ఆ ఒక్కపని చేస్తే లుస్తానంటూ పోస్ట్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక.ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనను కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెబుతుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com